జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం | 17 | జనవరి | 2025 ◆ పేజీలు : 7





## ఫిబ్రవరి 2 నుండి 9 వరకు

# పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

### అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### ఎమ్మెల్యే తో కలిసి ప్రత్యేక పూజలు

### శాఖల వారిగా అధికారులతో సమీక్ష

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**

నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఆమె చెరువు గట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఛాంబర్ లో ఈ సంవత్సరం నిర్వహించనున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలపై నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగే

మిగతా 2 లో...



వ్యవసాయ యోగ్యం కాని భూముల పరిశీలనను పక్కగా చేయాలి

ఈ బాధ్యత మండల స్థాయిలో వ్యవసాయ, రెవిన్యూ అధికారులపై ఆధారపడి ఉంది

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా

# రైతు భరోసా అమలు చేయాలి

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా పథకం కింద వ్యవసాయ యోగ్యం కాని భూముల పరిశీలనను పక్కగా చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వ్యవసాయ, రెవిన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, వెలిమినేడులో వ్యవసాయ, రెవెన్యూ అధికారుల బృందాలు నిర్వహిస్తున్న రైతు భరోసా క్షేత్రస్థాయి పరిశీలనను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు భరోసా పథకం కింద భూభారతి ద్వారా డౌన్లోడ్ చేసుకున్న భూముల వివరాలు, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాటిస్తున్న నియమ, నిబంధనలను ఆమె వ్యవసాయ అధికారుల

మిగతా 2 లో...

## నేర నియంత్రణలో ప్రధాన పాత్ర సీసీ కెమెరాలదే

### శ్రీకృష్ణ హోమ్స్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు అభినందనీయం

### ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి... కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి



2 లో...



## సిఎంఆర్ చెల్లించడంలో

# వైఫల్యం చెందిన మిల్లర్లపై చర్యలు

ఆ మిల్లులను బ్లాక్ లిస్టులో పెడతాం

రబీ సీఎంఆర్ ను ఈనెల 25 లోగా నూటికి నూరు శాతం చెల్లించాలి

అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**

కష్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) ను సకాలంలో చెల్లించడంలో వైఫల్యం చెందిన మిల్లర్లపై చర్యలు తీసుకోవడమే కాకుండా, అలాంటి మిల్లులను బ్లాక్ లిస్టులో ఉంచడం జరుగుతుందని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. గురువారం అయన తన చాంబర్ లో రైస్ మిల్లర్లతో 2024 –25 ఖరీఫ్, రబీ సీఎంఆర్ పై సమీక్షించారు. రబీ సీఎంఆర్ ను ఈనెల 25 లోగా నూటికి నూరు శాతం చెల్లించాలని చెప్పారు. మిల్లర్లకు రబీలో 3 లక్షల 26 వేల 99 మెట్రిక్ టన్నులు ఇవ్వడం జరిగిందని, ఇందుకుగాను మిల్లర్లు

మిగతా 2 లో...

# నేర నియంత్రణలో ప్రధాన పాత్ర సీసీ కెమెరాలదే

**మునగాల జనవరి 16(ప్రజా జ్యోతి ):**

నేర నియంత్రణలో ప్రధాన పాత్ర సీసీ కెమెరాలదే అని కోదాడ డి.ఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు, గురువారం మండల పరిధిలోని నరసింహపురం గ్రామ శివారులో జాతీయ రహదారి65కి ప్రక్కన ఉన్న శ్రీకృష్ణ హోమ్స్ కాలనీ నందు కాలనీ వాసులు 2 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన 14 సీసీ కెమెరాలను వారు ప్రారంభించారు, అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, సమాజంలో దోపిడీలు దొంగతనాలు హత్యలు ఇతర అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు నేరనియంత్రణ చేసేందుకు మరియు నేరస్తులను పట్టించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని వారు తెలిపారు, ప్రతి ఒక్కరూ తమ నివాసాల ముందు వ్యాపార సంస్థల ముందు కాలనీలో తమ రక్షణ కోసం తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో మరియు జన సందోహం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో సైతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించాలని వారు సూచించారు, శ్రీకృష్ణ హోమ్స్ నందు నేరాల నివారణ కోసం కాలనీవాసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినందుకు వారిని ఈ సందర్భంగా డిఎస్పీ అభినందించారు, ఈ కార్యక్రమంలో మునగాల ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్, సాగర్ ఎడమ కాలువ కమిటీ మాజీ చైర్మన్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మునగాల ,శ్రీకృష్ణ హోమ్స్ కాలనీ అధ్యక్షుడు విలాసకవి రమేష్‌రాజ్, కాలనీ కమిటీ సభ్యులు కత్తి వెంకటేశ్వర్లు, సత్తార్ రాయపి రెడ్డి, శ్రీరామ్ భాస్కర్, గోపతి ఉపేందర్, గోపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ చెల్లించడంలో వైఫల్యం చెందిన మిల్లర్లపై చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

2 లక్షల 21 వేల 747 మెట్రిక్ టన్నుల సి ఎం ఆర్ చెల్లించాల్సి ఉండగా, ఇప్పటివరకు 2 లక్షల 1892 మెట్రిక్ టన్నులు మాత్రమే చెల్లించారని, తక్కిన 19856 మెట్రిక్ టన్నులను ఈనెల 25 లోపు చెల్లించాలని ఆదేశించారు. జిల్లాలో రబిసిఎంఆర్ మొత్తం 91 శాతాన్ని చెల్లించడం జరిగిందని తెలిపారు. 2024-25 ఖరీఫ్ సీఎంఆర్ రైస్ మిల్లర్లు అందరూ నిర్దేశించిన సమయంలోగా చెల్లించాలని ఆయన ఆదేశించారు. సీఎంఆర్ చెల్లింపులో వైఫల్యం చెందిన మిల్లర్లపై చర్యలు తీసుకోవడమే కాకుండా, అలాంటి మిల్లులను బ్లాక్లిస్టులో ఉంచడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశానికి జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు హాజరయ్యారు.

# ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా రైతు భరోసా అమలు చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

ద్వారా అడిగి తెలుసుకున్నారు. అంతేకాక భూభారతిలోని జాబితా ద్వారా వెలిమినేడు గ్రామంలో గుర్తించిన వ్యవసాయేతర భూములైన నాలా లే ఔట్లు, ఫ్యాక్టరీలు, ఇండ్లు, మైనింగ్, రాళ్లు రప్పలు, కొండలు, గుట్టలు ఉన్న భూములు, తదితర భూముల వివరాలను నమోదు చేస్తున్నది లేనిది పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా రైతు భరోసా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఈ బాధ్యత మండల స్థాయిలో వ్యవసాయ, రెవిన్యూ అధికారులపై ఆధారపడి ఉందని, వ్యవసాయ యోగ్యం కానీ భూముల జాబితాను మరోసారి పరిశీలించి పక్కగా జాబితా రూపొందించాలని ఆమె ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చిట్యాల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధరణి పోర్టల్ లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించడమే కాకుండా, కార్యాలయానికి భూ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ధరణిలో పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆమె చెప్పారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మండల వ్యవసాయ అధికారి, తహసిల్దార్ కృష్ణ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఫిబ్రవరి 2 నుండి 9 వరకు

# పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు





(మొదటి పేజీ తరువాయి...)

ఈ సంవత్సరం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 2 న ప్రారంభమై, ఫిబ్రవరి 9న ముగుస్తాయని, బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 2 న నల్గొండ పట్టణ పురవీధుల్లో నగరోత్సవం తో ప్రారంభమవుతాయని, ఫిబ్రవరి 4న స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 5 న స్వామి వారి శేష వాహన సేవ, ఫిబ్రవరి 6న స్వామి వారి అగ్నిగుండాలు, 7న దీపోత్సవ సేవ, శేష వాహన సేవ, 8 న మహా పూర్ణాహుతి, ధ్వజారోహణం 9న గ్రామోత్సవం ఉంటాయని వివరించారు. శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

### శాఖల వారీగా సమీక్షా...

రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో భక్తుల కోసం బ్యారికేడింగ్ తో క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించే అన్ని రోజులు పూర్తి భద్రత ఏర్పాటు చేయాలని చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయాలని, భక్తులు క్యూలైన్లలో వచ్చి స్వామి వారిని దర్శించుకునే విధంగా నియంత్రించాలని, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు రద్దీని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇందుకు ఇన్చార్జి డిఎస్పి బి. రమేష్ స్పందిస్తూ ఈ విడత స్వామి వారి బ్రహ్మోత్సవాల భద్రత కోసం ప్రతిరోజు మూడు విడతలుగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకుగాను, 900 మంది పోలీసులు సేవలను వినియోగించుకున్నట్లు తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని, ఎలాంటి పారిశుద్ధ్య లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను చెరువు గట్టు పరిసర ప్రాంతాలలో ఉన్న అన్ని గ్రామాల నుండి పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య సిబ్బందిని అలాగే అవసరమైతే నార్కెట్పల్లి మండలం సిబ్బందిని విధులకు నియమించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. చెరువుగట్టు పైకి వచ్చే పంచాయతీ రోడ్లు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏవైనా మరమ్మతులు ఉంటే చేపట్టాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో తాగునీటిని ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు ట్యాంకర్లు ఏర్పాటు చేసి తాగు నీరు అందించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం చెరువుగట్టుపై 33 కె వి జనరేటర్లు రెండు ఉన్నాయని ఆలయ అధికారులు జిల్లా కలెక్టర కు తెలుపగా, సరిపోయినంత విద్యుత్ సరఫరా ఉన్నప్పటికీ బ్రహ్మోత్సవాలు నిర్వహించే రోజులలో రద్దీని దృష్టిలో ఉంచుకొని అదనంగా ట్రాన్స్ఫార్మర్లను సిద్ధంగా ఉంచుకోవాలని, అలాగే 33 కెవి జనరేటర్లను సైతం సిద్ధం చేసుకోవాలని విద్యుత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా స్థానిక ఎగ్జిక్యూటివ్ అధికారితో సమన్వయం చేస్తూ చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు క్యూలైన్లలో వెళ్లి స్వామి వారిని దర్శించుకునే విధంగా టికెట్ కౌంటర్లు, క్యూలైన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. బ్రహ్మోత్సవాలలో భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకుగాను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో చెరువుగట్టు వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని, నార్కెట్పల్లి, అక్కనపల్లి పి హెచ్ సి సిబ్బందిని చెరువుగట్టు వద్ద విదులలో నియమించాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సమయంలో మద్యం నియంత్రించాల్సిందిగా ఎక్సైజ్ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. బ్రహ్మోత్సవాలను సక్రమంగా నిర్వహించేందుకు రెవెన్యూ అదనపు కలెక్టర్ ను పరివేక్షణ అధికారిగా నియమిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. అలాగే నల్గొండ ఆర్డీవో బ్రహ్మోత్సవాల ఇన్చార్జి బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు.

### మా వంతు సహకారం అందిస్తాము...

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ ఈ సంవత్సరపు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తమ వంతు సహకారం జిల్లా యంత్రాంగానికి అందిస్తామని తెలిపారు. బ్రహ్మోత్సవాలు జరిగినన్ని రోజులు తాను అక్కడే ఉండి పర్యవేక్షిస్తానని చెప్పారు. జిల్లా, మండల స్థాయి అధికారులు, దేవాలయ అధికారులు బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఆసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం తాగునీరు, విద్యుత్, టికెట్ కౌంటర్లు, బ్యారి కేడింగ్, పోలీస్ భద్రత తదితర అన్ని అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ముఖ్యంగా చెరువుగట్టు కింద ఏర్పాటు చేసే షాపులు రోడ్లపైకి రాకుండా పోలీసు అధికారులు చర్య తీసుకోవాలని కోరారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు జిల్లా కలెక్టర్ కు, శాసనసభ్యులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం అందించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, ఇంచార్జ్ డిఎస్పిజీ రమేష్, దేవాదాయ శాఖ కమిషనర్ కే. భాస్కర్, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నవీన్, జిల్లా అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# పదవీ విరమణ వయస్సు పెంపు ప్రతిపాదన తగదు : మాలోత్ దశరథ్ నాయక్



**మిర్యాలగూడ, జనవరి 16, ( ప్రజాజ్యోతి ):**

రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు. గురువారం విలేఖర్లతో మాట్లాడుతూ ఇప్పటికే 58 ఏండ్లు వున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల పదవీ విరమణ ను 61 సంవత్సరాలకు గత ప్రభుత్వం పెంచిందని,మరో మారు 2నుండి 4సంవత్సారాలు పెంచాలనే ప్రతిపాదన ప్రస్తుత కొందరు అధికారులు చేయడం సరైంది కాదన్నారు. ఏ ఉద్యోగి పదవీ విరమణ వయస్సు పెంపు కోరడం లేదని ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వయస్సు పెంపు సరైంది కాదన్నారు.ఇప్పటికే లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగ ఉపాధి కోసం చూస్తున్నారని ఈ తరుణంలో పదవీ విరమణ వయస్సు పెంచి నిరుద్యోగులను ఉపాధి,ఉద్యోగ అవకాశాలు లేకుండా చేయడాన్ని బంజారా ఉద్యోగుల సంఘం వ్యతిరేకిస్తోందని తెలిపారు. వయస్సు పెంపు విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వం చేస్తుందని అనుకోవడం లేదని అధికారులు ప్రతిపాదించినా, ప్రభుత్వం అట్టి ప్రతిపాదనను తిప్పికొట్టాలని పేర్కొన్నారు. సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కో కన్వీనర్లు నాగేశ్వర్ రావు, తుకారాం, మాత్రు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పథకాల లబ్ధిదారుల గుర్తింపు పారదర్శకంగా ఉండాలి

**–క్షేత్ర స్థాయి పర్యటనలో సాగు చేయని భూములని జాగ్రత్తగా గుర్తించాలి**

**–జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు**



*హుజూర్ నగర్, జనవరి 16 (ప్రజా జ్యోతి)*

జనవరి 26 నుండి చేపట్టబోయే ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపు పారదర్శకంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. గురువారం హుజూర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల మంజూరు పథకాలపై ఆర్ డి ఓ శ్రీనివాస్‌లుతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు లబ్ధిదారుల గుర్తింపు ని క్షేత్ర స్థాయి పర్యటనలో అర్బన్ లో మున్సిపల్ కమిషనర్, రూరల్ లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జాగ్రత్తగా పరిశీలించి ఎంపిక చేయాలని సూచించారు. అంతకు ముందు హుజూర్ నగర్ మండలం అమరవరం గ్రామం లో జరుగుతున్న సేద్యం చేయని భూముల సర్వే ని అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు.సాగు చేయని భూముల గుర్తింపు విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా సర్వే చేపట్టాలని ఏమైనా అనుమానాలు ఉంటే పై అధికారుల ద్వారా తెలుసుకోవాలని సూచించారు.సాగు చేయని భూములని గుర్తించి అట్టి పట్టాదారులను రైతు భరోసా పథకంకు అనర్హులుగా గుర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయ సూపరిటీడెంట్ శ్రీనివాసరెడ్డి,మండల వ్యవసాయ అధికారి స్వర్ణ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యదర్శి కి ముచ్చెమటలు పట్టించిన ఎమ్మెల్యే

**రికార్డుల తనిఖీతో హడలెత్తిన కార్యదర్శి**

**పొంతన లేని సమాధానం తో దాటవేత ధోరణి**

**తుంగతుర్తి గ్రామ పంచాయతీని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే మందుల**

**రికార్డులు తనిఖీ చేయాలని కలెక్టర్ కు ఆదేశం**



*తుంగతుర్తి, జనవరి 16, (ప్రజా జ్యోతి ):*

గ్రామపంచాయతీ లో రికార్డులు నిర్వహణ పక్కగా ఉండాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ సూచించారు. గురువారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఎమ్మెల్యే ఒక్కొక రికార్డును పరిశీలిస్తూ వేసిన ప్రశ్నలకు బెంబేలెత్తిన గ్రామ కార్యదర్శి చెమటలు పట్టాయి. గ్రామంలో నల్ల బిల్లులు, ఇంటి పనులు వసూలు చేసిన పైసలను బ్యాంకులో డిపాజిట్ చేసి పాసుబుక్కులు ఎంటర్ చేయించకపోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లీచింగ్ పౌడర్ నెల రోజులుగా గ్రామంలో పిచికారి చేయకపోవడంతో బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడంతో బస్తాలను చూసిన ఎమ్మెల్యే అవాక్కయ్యారు. ఇదేమిటని ప్రశ్నిస్తే కార్యదర్శి దగ్గర సమాధానం లేదు.వెంటనే జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి వెంటనే తుంగతుర్తి గ్రామపంచాయతీ లో ఉన్న రికార్డులను సంబంధిత అధికారులతో తనిఖీ చేయించాలని కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కార్యదర్శికి సూచించారు. త్వరలో తుంగభద్ర నియోజకవర్గ కేంద్రంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

# గడ్డి మందు తాగి యువకుడు ఆత్మహత్య

*తుంగతుర్తి,జనవరి 16, (ప్రజా జ్యోతి ):*



గడ్డి మందు త్రాగి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై క్రాంతి కుమార్,బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చింతకుంట్ల దేవయ్య కుమారుడైన చింతకుంట్ల వెంకన్న (33) వ్యవసాయం చేయుట వల్ల ఆర్థికంగా నష్ట పోయి అప్పుల పాలయ్యాడు. దీంతో భార్యాభర్తల మధ్య కలహాలు మొదలయ్యాయి. దీంతో మృతుడి భార్య గత నెల క్రితం తన పిల్లలతో కలిసి వెలుగుపల్లి లోని పుట్టింటికి వెళ్ళింది. దీంతో మనస్థాపానికి గురైన వెంకన్న ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి గడ్డి మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. ఇంటికి వచ్చిన తండ్రి తన కుమారుడు అపస్మారక స్థితిలో ఉండడం చూసి తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతను అప్పటికే మరణించాడని డాక్టర్లు తెలిపారు. మృతుడి తండ్రి దేవయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.

# యువత క్రీడల్లో రాణించాలి..



*హాలియా,జనవరి 16(ప్రజా జ్యోతి ):*

యువత క్రీడల్లో ఆసక్తిని కనబరిచి రాణించాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. గురువారం అనుముల మండల పరిధిలోని చింతగూడెం గ్రామానికి చెందిన క్రీడాకారులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాండురంగా రెడ్డి క్రికెట్ కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో క్రీడలకు ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. క్రీడల్లో రాణించినట్లయితే నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు.విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబరిచినట్లయితే క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు.కార్యక్రమంలో తిరుమలగిరి (సాగర్)మండలం మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి,బుర్రి రామ్ రెడ్డి,చామల మధుసూదన్ రెడ్డి,జినుకుల యాదయ్య,సాయి, కోటేష్ యాదవ్,తరుణ్,వేణు, శివాజీ,నితీష్,శివ,గణేష్ పురుషోత్తం,నాగరాజు,కళ్యాణ్, సలీం,శివ,గణేష్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



*తుంగతుర్తి, జనవరి 16, (ప్రజా జ్యోతి ):*

మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి వైద్యుడు బోనగిరి లక్ష్మీనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు రూ.26500 రూపాయలు ఆర్థిక సహాయంను గురువారం నోముల మధు, సంటి వెంకన్న, పొన్నం రాహుల్, కోల నవీన్, దాసరి వినోద్, గుండగాని వేణు, రామచంద్రు లు అందజేసి మనోధైర్యాన్ని కల్పించారు.

# మండలంలో సాగు చేయని భూములపై సర్వే....



*నడిగూడెం, జనవరి 16, ప్రజా జ్యోతి:*

నడిగూడెం మండలం బృందావనపురం గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సాగు చేయని భూములపై నిర్వహిస్తున్న సర్వే ను మండల స్పెషల్ ఆఫీసర్,డీఎఫ్ఓ సతీష్‌కుమార్ గురువారం పరిశీలించారు.సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఏవో దేవప్రసాద్, ఎంపీ ఓ విజయలక్ష్మి, ఏపీఎం రామలక్ష్మి, ఏఈవోలు అధికారులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు

**ట్రాఫిక్ ఎస్సై మల్లేష్**




*కోదాడ టౌన్, జనవరి 16 (ప్రజా జ్యోతి ):*

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు.గురువారం కోదాడ పట్టణంలో హుజూర్నగర్ రోడ్ లో వాహనదారులకు రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా అవగాహన కల్పించి మాట్లాడారు.ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు లైసెన్సును రద్దు చేస్తామన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ తాము క్షేమంగా ఉండడంతో పాటు ఎదుటివారు కూడా క్షేమంగా ఉండే విధంగా నడుచుకోవాలన్నారు. రోడ్డు భద్రత మాసో త్సవాల్లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సమ్మద్ సిబ్బంది ఉన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలి : సైబర్ క్రైమ్ డీఎస్పీ

*నడిగూడెం, జనవరి 16, ప్రజా జ్యోతి:*

సైబర్ నేరాలపై, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రీనివాసరావు అన్నారు.జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మండలంలోని వల్లాపురం, సిరిపురం గ్రామంలో నడిగూడెం ఎస్ఐ జి అజయ్ కుమార్ అధ్యక్షతన ప్రజలకు సైబర్ నేరాలపైన గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ మోసాలకు ప్రజలు గురి కావద్దని, క్రిప్టో కాయిన్, బినాన్స్ ట్రేడింగ్ మోసాలు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దన్నారు.ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని తెలిపారు.సైబర్ మోసాల పై 1930 కు సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, సైబర్ క్రైమ్ సీఐ లక్ష్మీనారాయణ రెడ్డి, కానిస్టేబుల్ మహేష్, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# రైతు భరోసాకు అనర్హుల గుర్తింపు..

**–ప్రారంభమైన క్షేత్రస్థాయి సర్వే..!**

**–జనవరి 16 – 20 వరకు గ్రామాల వారీగా క్షేత్ర స్థాయి పర్యటనలు**



*నిడమనూరు,జనవరి 16(ప్రజాజ్యోతి):*

రైతు భరోసా లబ్ధిదారుల ఎంపికలో భాగంగా గురువారం నల్గొండ జిల్లా నిడమనూరు మండలంలోని బంకాపురం,రేగులగడ్డ, రాంనగర్ తండా, గుంటిపల్లి,ఇండ్లకోటయ్యగూడెం,ముకుందాపురం, నందికొండవారి గూడెం ,ఊట్కూరు మండల పరిధిలోని సాగుకు యోగ్యం కానీ భూములను క్షేత్రస్థాయి పర్యటనలలో గుర్తించి వారిని రైతు భరోసా పథకానికి అనర్హులుగా తొలగించడానికి ప్రభుత్వ అధికారులు సర్వే నిర్వహించారు.గురువారం గ్రామాల వారీగా జరిగే సర్వే ప్రారంభమైనది.ఈ సందర్భంగా తాసిల్దార్ జాల కృష్ణయ్య మాట్లాడుతూ అధికారులు సమన్వయం చేసుకుంటూ జనవరి 16 నుండి 20 వరకు గ్రామాల వారీగా క్షేత్ర స్థాయి పర్యటనలు చేస్తూ సర్వే నెంబర్ ప్రకారం సాగు చేయని భూములను గుర్తించాలన్నారు.సాగు చేయని భూముల్లో రాళ్లు, గుట్టలను సర్వేయర్ ద్వారా వివరాలు సేకరించాలని, పల్లెల్లో లే అవుట్ లు, నాలా గా మార్చిన భూములను, ఇండస్ట్రీలకి సంబంధించిన వివరాలను సర్వే ద్వారా సేకరిస్తున్నామని సాగు చేయని భూముల వివరాలను జనవరి 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలల్లో తెలియపర్చి వారిని రైతు భరోసా పథకంకు అనర్హులుగా గుర్తించాలని సూచించారు.అదేవిధంగా నిడమనూరు మండలంలోని రేగులగడ్డ శివారులోని రాంనగర్ లో 134,135,136 సర్వే నెంబర్ సుమారు సాగుకు యోగ్యం కానీ 7 ఎకరాల భూములను నిడమనూరు తహశీల్దార్ కృష్ణయ్య పరిశీలించారు.ఈ సర్వే లో నిడమనూరు ఏవొ మునికృష్ణ,ఆర్ ఐ లు రాజిరెడ్డి,బి.శ్రీనివాస్ ,రాములమ్మ, సైదులు ,సిహెచ్ సందీప్ ,సత్యనారాయణ, ఏ ఈ ఓ లు విజయ్ చంద్ర, జి.క్రాంతి కుమార్,తనుజా ,అనిల్ కుమార్,టి.మహేష్, పాల్గొన్నారు.

# దివ్యాంగుల అనాథాశ్రమానికి లక్ష రూపాయల విరాళం అందజేత

**శనగల రాధాకృష్ణ సేవా సంస్థకు లక్ష రూపాయల విరాళం**



*కోదాడ టౌన్, జనవరి 16 (ప్రజా జ్యోతి):*

కోదాడకు సమీపంలోని అశోక్ నగర్ లో గల స్థానిక శనగల రాధాకృష్ణ మానసిక దివ్యాంగుల అనాథాశ్రమానికి కోదాడ పట్టణానికి చెందిన వీరేపల్లి వెంకటసుబ్బారావు వారి సతీమణి రుక్మిణమ్మ జ్ఞాపకార్థంగా లక్ష రూపాయల విరాళంను కోదాడలోని వారి నివాసంలో సంస్థ నిర్వాహకులు శనగల జగన్మోహన్ కు అందజేశారు. అమెరికాలో స్థిరపడిన వారి కుమారుడు వీరేపల్లి వెంకటేశ్వరరావు సతీమణి స్మిత తో కలిసి కోదాడ కు వచ్చిన సందర్భంగా ఈరోజు దివ్యాంగుల అనాధాశ్రమాన్ని సందర్శించి అనాధలను మానసిక దివ్యాంగులను చేర దీసి ఆశ్రయం కల్పిస్తున్న నిర్వాహకులు శనగల జగన్మోహన్ ను వారు ప్రత్యేకంగా అభినందించారు. దివ్యాంగులకు, సంస్థకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల్లో సృజనాత్మకతకు ముగ్గుల పోటీలు నిదర్శనం

**ధైర్యంగా ముందుకెళ్తే... లక్ష్య సాధన**

**ఎమ్మెల్యే మందుల సామెల్**



*తుంగతుర్తి, జనవరి 16, (ప్రజా జ్యోతి):*

మహిళలు వారి నైపుణ్యాలను వెలికితీయడంలో సంక్రాంతి ముగ్గులు మంచి గుర్తింపు తెచ్చి పెడతాయ ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ చేతులమీదుగా విజేతలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కు ఉందని, మహిళలో విద్యార్థినిలు ధైర్యంగా ఉంటూ అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ముఖ్యంగా తల్లులు తమ పిల్లల చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఇల్లాలు చదువు ఇంటికి వెలుగు అన్నట్లు ఇంద్రధనస్సు సప్తవర్ణా లతో ఆకాశానికి అందాన్ని తెస్తుందని, మహిళలు అంతే తమలో సుగుణా లతో హరివిల్లు లోని అందమైన రంగుల్ని తలపించేలా తమ కుటుంబాన్ని మారుస్తారని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో త్వరలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ తుంగతుర్తి గడ్డపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకొనుటకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, తిరుమలగిరి మండలం అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, దాసరి శ్రీను,కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ జిల్లా అధ్యక్షుడు కాసర్ల గణేష్,కొమ్ము జోహార్, పొన్నాల సృజన్,కటకం వెంకటేశ్వర్లు, మిట్టగడుపుల అనుక్, బొంకూరి రమేష్,కలకోట్ల మల్లేష్,రంజిత్, మంగళపల్లి నాగరాజు, బొంకూరీ జలంధర్, మల్లెపాక సుమన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోరాటయోధుడు కాకి లక్ష్మారెడ్డిని స్ఫూర్తిగా తీసుకోవాలి

*హుజూర్ నగర్, జనవరి 16 (ప్రజా జ్యోతి):*

ప్రతి ఒక్కరూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కాకి లక్ష్మా రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు వక్తలు అన్నారు. గురువారం ఆయన స్వగ్రామం అమర్ నగర్ లో ఆరవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. భూస్వామ్య వారసత్వాన్ని ఒదులుకుని బాల్యం నుండే పోరాట బాట పట్టి కడదాకా పీడిత ప్రజల కోసం నిలబడి, కలబడిన వాడు కాకి లక్ష్మ రెడ్డి అని పలువురు వక్తలు కొనియాడారు. నిర్బంధాలకు, జైలు జీవితాలకు భయపడకుండా నైజాం వ్యతిరేక పోరాటం నుండి విప్లవోద్యమం వరకు నిబద్ధతగా నిలబడి వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచడంలో కీలక పాత్ర పోషించిన వాడు. బొప్పారం గ్రామానికి సర్పంచ్ గా ఉన్న కాలంలో కులవివక్ష తీవ్రంగా కొనసాగుతున్న సందర్భంలోనే దళిత వాడల్ని ఊరిలోకి తీసుకొచ్చిన సామాజిక విప్లవ కారుడని కొనియాడారు. రాజకీయ కార్యాచరణ మాత్రమే కాకుండా మానవీయ ఆలోచనలతో కుటుంబ, వ్యక్తిగత వివాదాలను చాకచక్యంతో పరిష్కరించే వాడని అన్నారు. సిద్ధాంతాలతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరూ ఆయన జీవితాచరణ నుండి స్ఫూర్తి పొందవచ్చని అన్నారు. ప్రతి వర్ధంతి సందర్భంగా ఆయన సంస్మరనార్థం అందిస్తున్న పురస్కారాన్ని ఈ సంవత్సరం 1993లో జరిగిన ఎన్కౌంటర్ మృతుడు దొబ్బల కాంతయ్య భార్య లతకు అందించారు. కాకి



లాక్ష్మా రెడ్డి త్యాగాలను స్మరిస్తూ రచయిత యోచన రచించగా అరుణోదయ విమలక్క గానం చేసిన రెండు గీతాలను ఈ సమావేశంలో విడుదల చేసారు. ఈ కార్యక్రమానికి విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు రాయపూడి చిన్ని అధ్యక్షత వహించగా సీపీఐ నాయకులు కంబాల శ్రీనివాస్, జీవీఎల్, తెలంగాణ మలిదశ ఉద్యమ కారుల వేదిక నియోజక వర్గ కన్వీనర్ మేకల నాగేశ్వర రావు, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, పిడిఎస్ యు పూర్వ నాయకులు పందిరి నాగిరెడ్డి, హరికిషన్ తదితరులతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆంధ్రాలో కొట్టేసి ... తెలంగాణలో విక్రయిస్తున్న అంతర్ రాష్ట్ర బైక్ దొంగల అరెస్ట్





**రూ. 6 లక్షల విలువైన ఐదు బైకులు స్వాధీనం**

*మిర్యాలగూడ, జనవరి 16,( ప్రజాజ్యోతి ):*

దొంగతనాలలో కూడా వారి రూటు సపరేటు....కొత్త వాహనాలని ఎంపిక చేసుకొని ఆంధ్ర ప్రాంతంలో కొట్టేసి.... తెలంగాణలో విక్రయిస్తూ దర్జాగా జేబులు నింపుకుంటున్నారు .ఎట్టకేలకు మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు అంతర్రాష్ట్ర దొంగలకు చెక్ పెట్టి వారి నుండి 5 బైకులను స్వాధీనం చేసుకున్నారు.గురువారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను డీఎస్పీ కే.రాజశేఖర్ రాజు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా, రెంటచింతల మండలం పాల్వాయి జంక్షన్ కు చెందిన శీలం నాగరాజు అలియాస్ నత్తోడు చిత్తు కాగితాలు ఏరుకునే వృత్తి కొనసాగిస్తున్నాడు. జల్సాలకు అలవాటు పడి బైక్ దొంగతనాలకు తెరలేపాడు. ఆంధ్రప్రదేశ్ లోని నరసరావుపేట, వినుకొండ , తెలంగాణలోని మిర్యాలగూడ ప్రాంతాలలో పార్కు చేసిన కొత్త బైక్లను దొంగలిస్తున్నాడు. అతని మిత్రుడైన మిర్యాలగూడ ఇందిరమ్మ కాలనీకి చెందిన డీసీఎం డ్రైవర్ మునుకుంట్ల కృష్ణ వద్ద దొంగలించిన బైక్లను ఉంచి తక్కువ ధరకు వాటిని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో గురువారం పట్టణంలోని ఫ్లై ఓవర్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా, శీలం నాగరాజు బుల్లెట్ బండి పై వస్తుండగా ఆపి పత్రాలు చూపమనడంతో పొంతన లేని సమాధానం చెప్పాడని అనుమానించిన పోలీసులు తమదైన శైలిలో విచారించగా అంతర్రాష్ట్ర బైక్ ల దొంగతనాల వ్యవహారం బయటపడింది.దీంతో ఇందిరమ్మ కాలనీలోని మునుకుంట్ల కృష్ణను అదుపులోకి తీసుకొని అతని వద్ద నాలుగు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న బైక్ ల విలువ సుమారు 6 లక్షలు ఉంటుందన్నారు. ఇరువురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. కేసును చాకచక్యంగా పరిష్కరించిన టు టౌన్ పి. నాగార్జున, డి.హరీష్ రెడ్డి, బి. రాంబాబు, ఏఎస్ఐ పి. వెంకటేశ్వర్లు, పిసి లు పి. బాలకృష్ణ, కే.కళ్యాణ్, హోంగార్డ్ సాయి రెడ్డి లను డిఎస్పి అభినందించారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడదాం: డివైఎఫ్ఐ

### దేశ భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందన్న సిఐ. రామకృష్ణారెడ్డి...




**నడిగూడెం, జనవరి 16,ప్రజా జ్యోతి:**

నడిగూడెం మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం నాడు డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన గంజాయి డ్రగ్స్ నిర్మూలన పోస్టర్ సీఐ రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు, గంజాయి అలవాటుపడి ఎంతోమంది తమ జీవితాలను ఛిన్నాభిన్నం చేసుకుంటున్నారని, డ్రగ్స్, గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా కృషిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి, పోలీస్ డిపార్ట్మెంట్ సహకరించాలని యువతను కోరారు. దేశభవిష్యత్తు యువత చేతిలోనే ఉందని, తాత్కాలిక ఆనందం కోసమో, క్షణికమైన ఒత్తిడి నుంచి బయటపడేందుకో, లేదంటే స్నేహితుల ప్రభావం వల్లనో, స్టైల్ కోసమే కొందరు మాదక ద్రవ్యాలకు ఆకర్షితులవుతుండడం బాధాకరమని పేర్కొన్నారు. జీవితం చాలా విలువైనదని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా కృషిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వాములు కావాలని కోరారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తున్నా, కొనుగోలు చేస్తున్నా, వాడుతున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సై అజయ్ కుమార్ డివైఎఫ్ఐ మండల కమిటీని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం నడిగూడెం మండల కమిటీ నిర్వహించిన జమ్మి ఎల్లయ్య అధ్యక్షతన సమావేశంలో డివైఎఫ్ఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ మాట్లాడుతూ భావితరాలకు మార్గదర్శకంగా ఉండాల్సిన నేటి యువత గంజాయి ఊబిలో చిక్కుకొని వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. నేటి విద్యార్థులు, యువత నిర్ణీత లక్ష్యాలతో ముందుకు సాగాల్సిన వారని, కాగా నేడు గంజాయికి బానిసలుగా మారుతున్నారని, దేశవ్యాప్తంగా ఆల్కహాల్ తరవాత ఎక్కువ మంది గంజాయికి వ్యసనపరులుగా మారుతున్నారని, అందులో ముఖ్యంగా యువత ఉన్నారన్నారు. వారి పిల్లల భవిష్యత్తు ఎంటో తెలియని స్థితిలో తల్లిదండ్రులు కొట్టుమిట్టాడుతున్నారని ఆయన వాపోయారు. రాష్ట్రంలో గంజాయిని నిర్మూలించే విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసినప్పటికీ గంజాయి విక్రయదారులు రెచ్చిపోతున్నారని అన్నారు. ఇటీవలి కాలంలో గంజాయితో పట్టుబడ్డ నిందితుల్లో ఎక్కువగా విద్యార్థులు ఉండటం మరింత కలవరపాటుకు గురిచేస్తోందని, భావితరం గంజాయి ఊబిలో కూరుకుపోతోందని తెలియజేశారు. తొలుత ఆ మత్తు కోసం, అనంతరం దాని ద్వారా ధనం సంపాదించడానికి అడ్డదారులు తొక్కుతూ నేటి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటటూ తల్లిదండ్రులకు తీరని శోఖాన్ని మిగులుస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం గంజాయిని నిర్మూలించడంలో ఉపేక్షించక మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి చర్యలు చేపట్టి భావితరాలకు బంగారు భవిష్యత్తును నిర్మించాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నోసిన అంజి కాసాని రాంబాబు దున్న భిమన్యుడు నరసయ్య ఆంజనేయులు జమ్మి వేణు తదిరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ కు ఘన సన్మానం

### బషీర్ కు పదవి రావడం శ్రమజీవులకు దక్కిన గౌరవం

### కాంపాటి శ్రీను ఆధ్వర్యంలో బషీర్ కు ఘన సన్మానం



**కోదాడ టౌన్, జనవరి 16 (ప్రజా జ్యోతి):**

కోదాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియామకమైన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బషీర్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, 20వ వార్డు ఇన్చార్జి కాంపాటి శ్రీను ఆధ్వర్యంలో పలువురు గురువారం బంజర కాలనీలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ తనకు వచ్చిన ఈ పదవితో అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా పేదలకు తన శక్తి వంచన లేకుండా సేవ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా బషీర్ ను పలువురు అభినందిస్తూ శాలువాలు, పూల బొకేలు అందజేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి 20వ వార్డు ఇన్చార్జి కాంపాటి శ్రీను, కుడుముల లక్ష్మీనారాయణ, కాంపాటి పుల్లయ్య, ముస్తఫా, దేగల విజయ్, రమేష్, నారాయణ, శివ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిజానికి శర్మ చేసిన సేవలు అనుసరణీయం

### - ప్రెస్ క్లబ్ లో శర్మ చిత్రపటానికి ఘనంగా నివాళులు



**మిర్యాలగూడ, జనవరి 15, (ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణానికి చెందిన దివంగత నందిభట్ల జనార్ధన్ శర్మ జర్నలిజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, అనుసరణీయమని పలువురు సీనియర్ పాత్రికేయులు కొనియాడారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో శర్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమం గురువారం నిర్వహించారు .ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా సీనియర్ జర్నలిస్టు హమీద్ మాట్లాడుతూ అభ్యుదయ భావాలు కలిగి, విలువలతో కూడిన జర్నలిజాన్ని సాగించిన శర్మ భౌతికంగా మనమధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. టిపిసిసి నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్ మాట్లాడుతూ విప్లవోద్యమంలో కలిసి పనిచేసిన కాలం నాటి నుంచి జర్నలిజం లో సేవలు అందించిన చివరి రోజుల వరకు తనతో విడదీయరాని అనుబంధం ఉందని తన జ్ఞాపకాలను గుర్తు చేశారు. పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ శర్మ జర్నలిజాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించి గొప్ప మానవతావాదిగా నిలిచారని అన్నారు. జర్నలిజంలో ఎందరికో అక్షర జ్ఞానం అందించిన మహనీయుడని పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులుగా అందరికీ తలలో నాలుకగా ఉండి ఎనలేని సేవలు అందించిన ఆదర్శనీయుడని, ఆయన స్ఫూర్తిని జర్నలిస్టులు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఎం.డి. అస్లాం, కలిమెల నాగయ్య, నాజీం, చిట్యాల శ్రీనివాసరావు, అన్నెబోయిన మట్టయ్య, అల్లుబెల్లి మనోజ్ కుమార్, గుండెపూరి వెంకటేశ్వర్లు, నామిరెడ్డి నరేందర్ రెడ్డి, అయూబ్, భువనగిరి అశోక్, పుప్పాల యాదగిరి, అమరారపు తిరుమలేష్, మంద సైదులు, కందుల రాంప్రసాద్, జంగా లక్ష్మణ్ యాదవ్, బొంగరాల మట్టయ్య, అల్లుబెల్లి వెంకట్, శ్రీనివాస్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా వేణుగోపాల్ రెడ్డి, మహేష్, పాపులర్ వెంకన్న, జయరాజ్, నాగరాజు, శివ, వేణుప్రసాద్, సైదయ్య, కాంగ్రెస్ నాయకులు మహబూబ్ అలీ, తెలంగాణ ఉద్యమ నాయకులు పోస్టల్ రామయ్య, అంబటి నాగయ్య, దేగ విటి, బెల్లంకొండ హరి, హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా అనర్హుల గుర్తింపు కోసం...!

### ముమ్మరంగా రెవిన్యూ వ్యవసాయ అధికారుల సంయుక్త సర్వే



**మిర్యాలగూడ, జనవరి 16, (ప్రజాజ్యోతి ):**

రైతు భరోసా పథకంలో ప్రభుత్వం నిబంధనల మేరకు అర్హుల గుర్తింపు, అనర్హుల ఏరివేత కోసం రెవిన్యూ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సంయుక్త సర్వే ముంబరంగా కొనసాగుతుంది. ప్రభుత్వ ఆదేశానుసారం ఈనెల 16 నుండి 20వ తారీకు వరకు నిర్వహించునున్న రైతు భరోసా లబ్ధిదారుల ఎంపికలో భాగంగా గురువారం మిర్యాలగూడ మండలంలోని అన్నారం, జప్తి వీరప్ప గూడెం,ఆలగడప, హైదలాపురం,తడక మళ్ళ,తక్కెళ్ళపహాడ్, గూడూరు,కిష్టాపురం,నంది పహాడ్ గ్రామాల్లో సాగు భూమి ,సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలు రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో 5 బృందాలుగా ఏర్పాటు చేసుకొని సర్వే నిర్వహింస్తున్నారు . ఈ కార్యక్రమం లో వ్యవసాయ శాఖ ఏడి, మండల ప్రత్యేక అధికారి దేవి సింగ్, తహసిల్దార్ హరిబాబు, ఏ ఈ ఓ లు షఫీ, రమ్య, అఫ్రీన్, గోపి, రమేష్, ఆర్ ఐ లు టి.రామకృష్ణ, బి సత్యనారాయణ, మృదుల తదితరులు పాల్గొన్నారు.

# సర్వేను పరిశీలించిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్



**మిర్యాలగూడ, జనవరి 16, (ప్రజాజ్యోతి ):**

ప్రభుత్వం ఈనెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా పథకం లబ్ధిదారుల ఎంపిక కోసం చేపట్టిన సర్వేను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ పరిశీలించారు. మిర్యాలగూడ మండలంలోని ఆలగడపలో ప్రత్యేక బృందాలు భూములను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. సబ్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూముల యొక్క వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. వ్యవసాయ భూములను వెంచర్లుగా మార్చి వ్యవసాయేతర భూములుగా ఉన్న వాటిని గుర్తించి , పక్కాగా రికార్డుల్లో నమోదు చేయాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలా కన్వర్షన్ జరిగిన భూములు, పరిశ్రమల ఏర్పాటు సందర్భంగా సేకరించిన భూములు, సీలింగ్ భూములు, ప్రభుత్వ భూములు, సాగుకు యోగ్యంగా లేని భూములను ప్రత్యేక శ్రద్ధతో గుర్తించి వివరాలను పక్కాగా నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, ఆర్ ఐ లు రామకృష్ణ,సత్యనారాయణ, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### బూసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బూసిరెడ్డి పాండురంగారెడ్డి



**తిరుమలగిరి (సాగర్), జనవరి 16, (ప్రజాజ్యోతి ):**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయని బూసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బూసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రంగుండ్ల తండాలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గత ఐదు రోజుల నుండి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ క్రీడల ద్వారా దేహదారుడ్యం పెంపొందుతుందని అన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు పాండురంగారెడ్డి బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతి నాగార్జున సాగర్ టీం రూ. 20వేలు, రెండవ బహుమతి ఆచార్య యూత్ రంగండ్ల రూ. 15వేలు, మూడవ బహుమతి బుసిరెడ్డి యువసేన టీం రూ. 6 వేలు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపీపీ దిలీప్ రెడ్డి, బుర్రిరాం రెడ్డి, నాయకులు వినోద్ నాయక్, భౌ నాయక్, రంగుండ్ల బూసిరెడ్డి యువసేన అధ్యక్షుడు సురేష్ నాయక్, మెహన్ నాయక్, రాజు నాయక్, లాలు ప్రసాద్, భాను, రాకేష్, జబ్బర్, విజయ్, సైదా, నీశాంత్, చందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు నిబద్ధతతో పనిచేయాలి.. వివి అప్పారావు



**అనంతగిరి జనవరి 16( ప్రజా జ్యోతి )**

ప్రభుత్వపథకాల అమలులో అధికారులు నిబద్ధతతో పనిచేయాలని జిల్లా పరిషత్ సీఈవో వివి అప్పారావు అన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మంగా అమలు చేస్తున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు షెడ్యూల్ ప్రకారం క్షేత్రస్థాయిలో ఎంపీడీవో సుష్మ తో కలిసి గొండ్రియల గ్రామంలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకాల అమలులో మండల స్థాయి అధికారులందరూ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ పనిచేయాలన్నారు. సర్వేలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తగా పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీలో అలసత్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.21 నుంచి 24 వరకు జరిగే గ్రామ సభలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్లైన్లో వివరాల నమోదుకు ఎలాంటి తప్పులు జరగకుండా వివరాలు నమోదు చేయాలన్నారు.

## ఘనంగా యువ నాయకుడు పాల పరశురామ్ జన్మదిన వేడుకలు



**నార్కట్ పల్లి జనవరి 16 ( ప్రజా జ్యోతి ):**

నార్కట్ పల్లి మండల కేంద్రానికి చెందిన పాల పరశురామ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదిన సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కొరివి శంకర్ పాల్గొని పాల పరశురామును శాలువాలతో సత్కరించి. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బండారు చందు, లింగాల ముత్తయ్య, పాలకూరి సైదులు, నాగరాజు, బుర్రి ఎల్లేష్,, చిరబోయిన మల్లేష్ యాదవ్, బొడిగె గిరి ప్రసాద్, రాజు, సిద్దు, నవీన్ పాల్గొన్నారు.

## రైతు భరోసా సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**చండూర్ ఆర్డీవో శ్రీదేవి అధికారులకు ఆదేశాలు**



**నాంపల్లి, జనవరి 16(ప్రజా జ్యోతి ):**

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు గురువారం నాంపల్లి మండల కేంద్రంలో రైతు భరోసాకి సంబంధించి వ్యవసాయ, వ్యవసాయేతర, లేఔట్, వెంచర్ భూముల సర్వే క్షేత్ర స్థాయిలో రెవెన్యూ మరియు వ్యవసాయ అధికారులు నిర్వహిస్తున్నారు. ఇట్టి సర్వేను చండూర్ ఆర్డీవో శ్రీదేవి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని, సర్వేలో ఎలాంటి అవకతవకలు జరగకుండా, నిర్వహించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా సర్వేపై రైతుల యొక్క విధివిధానాలపై అడిగి తెలుసుకున్నారు. రైతులు సర్వేకు వచ్చిన అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండలం తహశీల్దార్ గుగులోత్ దేవాసింగ్, ఆర్ ఐ ఓ దయాకర్, అధికారులు వెంకటేష్, పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**హాజరైన కేంద్రసాహిత్య అకాడమీఅవార్డుగ్రహీత పసునూరి రవీందర్**

**ప్రజావాగ్గేయ కళాకారుడు చుక్క రామనర్సయ్య"**

**మునగాలమండలఎస్సై బి ప్రవీణ్ కుమార్"**



**మునగాల జనవరి 16(ప్రజా జ్యోతి ):–**

మునగాల మండలపరిధిలోని విజయ రామపురంగ్రామంలో సంక్రాంతి సంబరాలు అంబేద్కర్ యువజనసంఘంఆధ్వర్యంలో బుధవారంరాత్రిఘనంగానిర్వహించారు, ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా:అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కత్తి శ్రీను,అధ్యక్షతన సభ నిర్వహించారు, ముఖ్యఅతిథులుగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్,గారు ప్రజావాగ్గేయకళాకారుడు చుక్క రామనర్సయ్య,మునగాల ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్,లు హాజరై మాట్లాడుతూ,చదువుకు దూరంగా చేసినటువంటి సమాజంలో నుండి చైతన్యవంతమైనటువంటి ఇలాంటి కార్యక్రమాలను అంబేద్కర్ యువజనసంఘం నిర్వహించడం చాలా అభినందనీయమని, ఇలాంటి గ్రామాన్ని ఎక్కడ చూడలేదని మాట్లాడుతూ అన్నగారి పోతున్నటువంటి సమాజంలో అట్టడుగు వర్గాలకు చెందినటువంటి ప్రతి ఒక్కరు కూడా అంబేద్కర్ గారి ఇచ్చినటువంటి రాజ్యాంగ ఫలాలనుఅనుభవించే దిశగా ప్రయాణం కొనసాగించాలని, అత్యున్నతమైనటువంటి స్థానాల్లో మహనీయుల యొక్క స్ఫూర్తిని తీసుకొని,ముందుకు సాగాలని వారు కొనియాడారు, చుక్క రామ నరసయ్య మాట్లాడుతూ,తన ఆట పాటతో సామాన్య జీవితాలకు వెలుగులు నింపే దిశగా తన ఆటను పాటను మాటను వినిపించి ప్రజలనుఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో,ఎం.ఈ.ఎఫ్. జాతీయ ప్రధానకార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు,బహుజనవిద్యార్థి సంఘంరాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ కత్తి వీరన్న, ఎం.ఎస్.పి.జిల్లాప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ,మాజీసర్పంచ్ సోమపంగు సైదులు,మాజీఉపసర్పంచ్ కత్తి కోటయ్య, అంబేద్కర్ యువజన సంఘం గౌరవసలహాదారులు రెమిడల లింగయ్య,సోమపంగు రమేష్,అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు పగడాల మునీందర్, కొత్తపల్లి సాయిరాం, సోమపంగు శివకృష్ణ,సోమపంగు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది

**బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు నల్పరాజు రమేష్ తండ్రి సహదేవ్ అకాల మరణం**

**పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 16, (ప్రజాజ్యోతి ):**

టిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని సర్వేల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు నల్పరాజు రమేష్ తండ్రి సహదేవ్ మరణించడంతో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రమేష్ కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. నల్పరాజు రమేష్ కుటుంబానికి ధైర్యం చెప్పారు. నల్పరాజు సహదేవ్ టీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట ప్రభాకర్ రెడ్డి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ, నాయకులు కూసుకుంట్ల సత్యరెడ్డి, మన్నె ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచులు కట్టెల బిక్షపతి, జక్కర్తి పాపయ్య, మాజీ ఎంపీటీసీలు శివరాత్రి కవితా సాగర్, దోటి జంగయ్య, ఈసం యాదయ్య, నాయకులు వీరమల్ల జంగయ్య,జగన్ రెడ్డి,కట్టెల మల్లేష్,సత్తయ్య,లింగయ్య,నాగార్జున,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం ఐక్యంగా పని చేయాలి....

**యం అర్ పి యస్ జిల్లా కార్యదర్శి మారపంగు రామంజయ్య....**



**మోతె జనవరి 16( ప్రజా జ్యోతి ):**

హక్కుల కోసం ఐక్యంగా పని చేయాలని యం అర్ పి యస్ జిల్లా కార్యదర్శి మారపంగు రామంజయ్య అన్నారు గురువారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా జాత ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ యం అర్ పి యస్ 30 సంవత్సరాలుగా మందా క్రిష్ణ మాదిగ నాయకత్వం లో యస్సీ వర్గీకరణ తో పాటు అనేక సామాజిక ఉద్యమాలు నిర్వహించటం జరిగిందని సకల వర్గాల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమించి పని చేయడం జరిగిందని తెలిపారు యస్సీ వర్గీకరణ కు ప్రతి ఒక్కరు సహకరించి మద్దతు ప్రకటించాలని కోరారు ప్రతి ఒక్కరు ఫిబ్రవరి 7న హైద్రాబాద్ లో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమం లో డప్పు తో పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమం లో యం జె ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పల్లెల లక్ష్మణ్ కళా కారులు పల్లెల రాము పొడపంగు దేవయ్య డి చిరంజీవి యు నాగార్జున జి బక్కయ్య అంజి డి ఉపేందర్ డి కృష్ణ భారత్ తదితరులు పాల్గొన్నారు.

## సేరిగూడెం లో క్రికెట్ పోటీలు

**అమరవీరుల జ్ఞాపకార్థం క్రికెట్ పోటీలు నిర్వహించిన సిపిఎం**

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 16, (ప్రజాజ్యోతి ):**




క్రికెట్ పోటీల నిర్వహణ వల్ల యువకులు మంచి క్రీడాకారులుగా ఎదుగుతారని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గుంటోజు శ్రీనివాసచారి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం సేరిగూడం గ్రామంలో అమరవీరుల స్మారకార్థం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు గురువారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకుడు సర్కంటి శ్రీనివాసరెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి గుంటూరు సుదర్శన చారి, నాయకులు కర్తల భిక్షం, తుమ్మల శ్రీనివాసరెడ్డి, బద్దం మల్లారెడ్డి, రాచకొండ రాములు, సింగం నరసింహ, ఎలిమినేటి బస్వారెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, దోనూరు నారాయణరెడ్డి, సుర్కంటి సత్తిరెడ్డి, కీసరి సుదర్శన్ రెడ్డి, గుండు ప్రతాపరెడ్డి, తుమ్మల జలంధర్ రెడ్డి, క్రీడాకారులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

## ఎమ్మార్వో మంగ

**మఠంపల్లి జనవరి 16 ప్రజా జ్యోతి**



మఠంపల్లి మండలం పెదవీడు, రఘునాధపాలెం,గుండ్లపల్లి, గ్రామాలలో రైతు భరోసా కి సంబంధించి వ్యవసాయ, వ్యవసాయేతర,లేఔట్, వెంచర్ భూముల సర్వే క్షేత్ర స్థాయిలో రెవెన్యూ మరియు వ్యవసాయ అధికారులు నిర్వహిస్తున్నారు. ఇట్టి సర్వేను తాసిల్దార్ మంగ, ఎంపీడీవో శ్రీనివాస్,వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ గురువారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని, సర్వేలో ఎలాంటి అవకతవకలు జరగకుండా,నిర్వహించాలని అధికారులకు సూచించారు.అదేవిధంగా సర్వేపై రైతుల యొక్క విధివిధానాలపై అడిగితెలుసుకున్నారు.రైతులు సర్వేకువచ్చిన అధికారులకుసహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు,వ్యవసాయ శాఖ అధికారులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పెహచాన్ కార్డ్స సద్వినియొగం చేసుకోవాలి

## – టై అండ్ డై అధ్యక్షులు భారత లవకుమార్

**భూదాన్ పోచంపల్లి, జనవరి 16 (ప్రజాజ్యోతి )**



కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పెహచాన్ కార్డ్స ను సద్వినియొగం చేసుకోవాలని టై అండ్ డై అధ్యక్షులు భారత లవకుమార్ కోరారు. పట్టణ కేంద్రంలో టై అండ్ డై సిల్క్ చీరల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో వీవర్ సర్వీస్ సెంటర్ అధికారులతో కేంద్రం అందిస్తున్న పెహచాన్ కార్డ్స ని చేనేత కళాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైతే గతంలో అప్లికేషన్ పెట్టుకున్నారో కొంతమందికి ఇచ్చారు మిగతా వారికి ఈ రెండు రోజులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వీవర్ సర్వీస్ సెంటర్ అధికారులు పుల్లయ్య బిశ్వంత్ మహాలి టై అండ్ డై గౌరవాధ్యక్షులు కర్నాటి బాలరాజు ఉత్పద్దారుల సంఘం అధ్యక్షులు రాబోల్ శ్రీనివాస్ యారాన్ సంఘ అధ్యక్షులు సూరిపల్లి రవి చేనేత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు భారత భూషణ్ పై అండ్ ఉపాధ్యక్షులు ఈపూరు ముత్యాలు గంజి బాలరాజు వనం దశరథ సీత సుధాకర్ పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి సామ ఫౌండేషన్ సాయం

**భూదాన్ పోచంపల్లి, జనవరి 16 (ప్రజాజ్యోతి )**



మండలంలోని వంకమామిడి గ్రామానికి చెందిన గాలి కేతమ్మ ఆనారోగ్యము కారణంగా గురువారం మరణించడం జరిగింది. మృతదేహాని పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి సందర్శించి అలాగే కుటుంబాన్ని పరామర్శించి సామ ఫౌండేషన్ ద్వారా 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే పోచంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చింతల శ్రీశైలం గ్రామ మాజీ సర్పంచ్ బొడిగే శంకరయ్య ఉప సర్పంచ్ జింక జంగయ్య చుక్క యాదయ్య యనమల్ల యాదగిరి చెక్క వెంకటేష్ గాలి స్వామి యనమల్ల సత్యం గాలి విష్ణు చుక్క రమేష్ గ్రామ శాఖ నాయకులు పరామర్శించారు.

# శబరి యాత్రకు తరలిన అయ్యప్ప స్వాములు



**భూదాన్ పోచంపల్లి, జనవరి 16 (ప్రజాజ్యోతి )**

మండలంలోని దంతూర్ గ్రామంలో గురువారం రోజున జంగయ్య గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప గురు స్వామి ఎర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఇరుముడులు కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్ భక్తులు పాల్గొన్నారు.

# మట్టపల్లిలో ప్రారంభమైన టి 10 క్రికెట్ టోర్నమెంట్



**మఠంపల్లి జనవరి 16 ప్రజా జ్యోతి**

తెలంగాణ వైఖానస ఆగమ పరిషత్తు ఆధ్వర్యంలో క్రికెట్ ప్రీమియం లీగ్ మ్యాచ్లు మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలో ఎస్సీఎల్ స్కూల్ గ్రౌండ్స్ నందు గురువారం ప్రారంభమయ్యాయి.ఈ టోర్నమెంట్ను అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు, తూమాటి కృష్ణమాచార్యులు,అద్దేపల్లి లక్ష్మణాచార్యులు,తూమాటి రామాచార్యులు,బొర్రా వాసుదేవాచార్యులు,మోహన్ కృష్ణ ప్రారంభం చేశారు.మొదటి మ్యాచ్ గౌతమస్ మరియు భృగు వారియర్స్ తలపడగా గౌతమస్ విజయం సాధించింది.రెండవ మ్యాచ్ హంటర్స్ మరియు ద్వారకా వారియర్స్ తలపడగా ద్వారకా వారియర్స్ విజయం సాధించింది మూడో మ్యాచ్ వికనస రైజర్స్ మరియు బృగు వారియర్స్ తలపడగా వికనస వారియర్స్ విజయం సాధించిన ఆయనే నిర్వాహకులు చెప్పారు.